# మనం
## రంగారెడ్డి
వికారాబాద్ - మేడ్చల్

ఆదివారం | 19 | నవంబర్ | 2023 | పేజీలు : 2




## విస్తృత ప్రచారంతో మంచిరెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణ



2

## అమీర్‌పేట్‌లో విజయ రెడ్డి ఇంటింటి ప్రచారం



మహేశ్వరం, నవంబర్ 18, (మనం న్యూస్) : అమీర్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి తరపున వారి సతీమణి విజయ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ అధ్యక్షులు గల్లా శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర చంద్రమోహన్, గాజుల ఆనంద్, గళ్ళ అనిల్, సురేష్, లడ్డు, ఉప్పరి రామ్, శివ, శ్రీశైలం యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇది జనానికి ధనానికి మధ్య పోరు

## ఏ గట్టునుంటారో ప్రజలు తేల్చుకోవాలి - మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్, నవంబర్ 18, (మనం న్యూస్) : వనస్థలిపురం డివిజన్లో కుట్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కాలనీల సభ్యుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ఎమ్మెల్యే విచ్చలవిడిగా ధనాన్ని ఖర్చుపెట్టి గెలుద్దామనే ప్రయత్నంలో ఉన్నాడు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన చేయకుండా కేవలం ఫ్లై ఓవర్లను చూపించి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాడు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు సుధీర్ రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో తెలుసు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉంది ఆయన వ్యవహారం. నాపైన, నా మద్దతు దారులపైన అక్రమ దాడులు చేపిస్తూ, ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, అను మతి ఉన్నప్పటికీ ప్రచార రథాలను గల్లీలో తిరగకుండా పోలీసు, ఎన్నికల యంత్రాంగాన్ని వినియోగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఓటమి – మిగతా 2లో..

## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ప్రచారం



కుత్బుల్లాపూర్, నవంబర్ 18, (మనం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, భౌరంపేట్ గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద్ గౌడ్‌కు మద్దతుగా భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ సంక్షేమానికి వివేకానంద ఎంతో తోడ్పడ్డారని మరోసారి బిఆర్ ఎస్‌కు వోటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ల అధ్యక్షులు కోదండరాంరెడ్డి, రామకృష్ణ, పార్టీ నాయకులు నాసి ప్రదీప్ రెడ్డి, అక్రమ్, ప్రభు పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



2

## జీహెచ్ఎంసీ ఫలితాల అనంతరం భయం గుప్పిట్లో సుధీర్‌రెడ్డి



2

- సుధీర్‌రెడ్డి చేసిన మోసం ప్రతీ ఒక్కరి మదిలో ఉంది
- గతంలో సుధీర్‌రెడ్డికి ఓటు వేసిన వారెవ్వరూ ఈసారి వెయ్యరు
- ఎల్బీనగర్ బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

## ఇది జనానికి -ధనానికి మధ్య పోరు

(మొదటిపేజీ తరువాయి)


భయంతోనే దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు నావైపు ఉన్నారు. ఇది నాకు సుధీర్ రెడ్డికి మధ్య పోటీ కాదు, జనానికి... ధనానికి మధ్య పోటీ అని అన్నారు. ప్రజలు ఏ గట్టునుంటారో తెల్చుకోవాల్సిన సమయం ఇది. నాది సాదాసీదా సాధారణ జీవితం 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరకలు లేకుండా నీతిగా నిజాయితీగా స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్న.. ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపిస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. మీ ఎమ్మెల్యేగా 24 గంటలు మీకు అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలే మేనిఫెస్టోగా పెట్టి నిరంతరం సమస్య సాధన దిశగా కృషి చేస్తానని మాటిచ్చారు. రామ్ రెడ్డి నగర్, క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, హస్తినాపురం ఈస్ట్ ఫేజ్ 1,2 3, అభ్యుదయ నగర్ కాలనీ, జనప్రియ హోమ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సభ్యులను ఆయన కలిసారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, మన్సుద్ అలీ, ప్రకాష్ శ్రీను లడ్డు కవిత భాను రత్నకుమారి మల్లేష్ గౌడ్ సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారంతో మంచిరెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18, (మనం న్యూస్) :** ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియోజవర్గంలోని మంచాల యాచారం మండలాల్లోని గడ్డ మల్లయ్య గూడెం, గున్గల్, కాగాజ్ ఘాట్, జాపాల, అస్మత్పూర్, చెన్నారెడ్డి గూడెం బండలేమూర్, పీసీ తండా ఆరుట్ల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. స్వచ్ఛందంగా ప్రచారంలో వందలాదిమంది ఆట పాటలతో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ పాలన మరొకసారి వస్తే తెలంగాణ పూర్తిగా బంగారు మయంగా మారుతుందని, కెసిఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా అమల్లో లేవని టిఆర్ఎస్ పార్టీ పథకాలతోనే పేదల బతుకులు బాగుపడ్డాయని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు క్యామా మల్లేష్ పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మయాదయ్య, మండలధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్,చీరాల రమేష్ ప్రధాన కారాదర్శులు పాశ్చ బాష, బహదూర్ బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి ప్రముఖులు

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 18, (మనం న్యూస్):** ప్రజల అభిమానంతో అంబర్ పేట లో కాలేరు విజయం సాధిస్తారని అని మంత్రి హరీష్ రావు అన్నారు. మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో మాజీ బిజెపి కార్పొరేటర్ మరియు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ వనం రమేష్, వనం మాలతి, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు,హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సెక్రెటరీ కత్తుల సుదర్శన్ బీఆర్ఎస్ లో చేరారు. మంత్రి హరీష్ రావ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, అంబర్ పేటలో కాలేరు వెంకటేష్ తిరిగి గెలవడము పక్కా అని అన్నారు.అంబర్పేటలో కాంగ్రెస్ బిజెపిలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, మంచి మెజారిటీతో కాలేరు వెంకటేష్ విజయం సాధించే బోతున్నారని ఆయన అన్నారు.



# విస్తృత ప్రచారంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18, (మనం న్యూస్) :** ఇబ్రహీంపట్నం నియోజవర్గంలోని చౌదర్పల్లి, చింతూల్లా, పెత్తుల, వెలిమినేడు కప్పాడు, తుర్కగూడా, చర్ల పటేల్గూడా, కర్ణంగూడా హాలో కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ కార్య కర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇతర పార్టీలు కాపీ కొట్టి మోసగించే ప్రయత్నం చేస్తున్నాయని, నియోజక వర్గంలో భూములు కోల్పోయిన పేద రైతులకు అన్యా యం జరిగిందని తమ పార్టీ ఏర్పడ్డాక న్యాయం చేస్తామన్నారు. పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపు తుందని, నియోజక వర్గాన్ని కూడా అభివృద్ధి చేస్తామని ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేసి అభయాసం పథకాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ భూపతి గల్ల మహిపాల్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి నాయ కులు చిలుక మధుసూదన్ రెడ్డి, మాస్క నరసింహ, జడల రవీందర్ రెడ్డి, కోడూరు రమేష్, శశాంక్ రెడ్డి, సతీష్ గౌడ్, తిరుమల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ఫలితాల అనంతరం భయం గుప్పిట్లో సుధీర్‌రెడ్డి

**ఎల్బీనగర్, నవంబర్ 18, (మనం న్యూస్) :** తమను గెలిపించిన ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీజేపీ కార్పొరేటర్లు ప్రయత్నిస్తుంటే, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాత్రం శిఖండిలా అడ్డుపడుతున్నాడని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మన్సూరాబాద్ డివిజన్లోని లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, బొమ్మలగుడి, ఎల్లారెడ్డి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, టి నగర్ కాలనీ, కేవీయన్ రెడ్డి నగర్ కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, పవనగిరి కాలనీలలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ..తాను అయినా, కార్పొరేటర్లయినా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన వారమేనని నీతులు చెప్పే సుధీర్రెడ్డి, ప్రజాతీర్పుతో ఎన్నికైన బీజేపీ కార్పొరేటర్లకు అడుగడుగునా ఎందుకు అడ్డు తగులుతున్నాడని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వారయినా ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లుగా ప్రజల తిరస్కారానికి గురైన వారిని వెంట వేసుకుని తిరుగుతూ అరాచకాలకు ఆజ్యం పోస్తున్నాడన్నారు. గెలిచిన తర్వాత తన స్వార్థం కోసం ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ అధికార పార్టీకి అమ్ముడు పోయిన సుధీర్రెడ్డి, ప్రజాతీర్పుకు కట్టుబడి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడుతున్న బీజేపీ కార్పొరేటర్ల కాళ్లకు కట్టె అడ్డం పెట్టిన చందంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీ కార్పొరేటర్లకు సముచిత స్థానం ఇవ్వకుండా అవమానపరుస్తున్నాడన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 11కు 11 స్థానాల్లో బీజేపీ విజయం సాధించినప్పటి నుంచి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. నియోజకవర్గంలో బీజేపీ బలపడుతోందని భావించి తన కుటిల వ్యూహాలను అమలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీజేపీ కార్పొరేటర్లు అభివృద్ధిలో భాగస్వాములైతే వారికి ఎక్కడ మంచి పేరు వస్తుందననే దుర్బుద్ధితో అన్నీ తానే చేయిస్తున్నట్లు పెయిడ్ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. కార్పొరేటర్లను గెలిపించుకోలేని ఎమ్మెల్యే అని సొంత పార్టీ నాయకులే విమర్శించిన విషయాన్ని సుధీర్రెడ్డి గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలి తప్ప ఇలా దిగజారుడు రాజకీయాలు చేయవద్దన్నారు. కేవలం తన అనుచరులకే ప్రభుత్వ పథకాలు, తాను సంపాదించిన అక్రమ సొమ్ముతో కొంతమందికి తాయిలాలు అందించి, అలాంటి వారిని ఒక ప్రైవేట్ సైన్యంలా ఏర్పాటు చేసుకుని అరాచకానికి పాల్పడదామనుకుంటే నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ప్రభుత్వ పథకాలు, ఇతర తాయిలాలను కేవలం తన భజనపరులకే తప్ప పార్టీలోని నిజమైన అర్హులకు అందించలేదని సొంత పార్టీ కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంటే సుధీర్రెడ్డి పనితీరు ఏ విధంగా ఉందో నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు. సుధీర్రెడ్డికి గత ఎన్నికల్లో ఓటు వేసి ఏ ఒక్కరు కూడా ఈసారి ఓటు వేయరన్నారు. ఈసారి తనకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ఓట్లు పడతాయని, వాటితో తాను గెలుస్తాననే ఊహల్లో ఎమ్మెల్యే విహరిస్తున్నాడన్నారు. మోసం చేసిన వ్యక్తిని మళ్లీ నమ్మడానికి ఎల్బీనగర్ ప్రజలు సిద్ధంగా లేరని, ఈసారి ఆయనకు జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 2018 ఎన్నికల్లో తనకు కేటాయించిన ఎల్బీనగర్ సీటును లాబీయింగ్ చేసి కొనుక్కుని తనను వేరే నియోజకవర్గానికి పంపించినట్లు బహిరంగంగా చెప్పిన సుధీర్రెడ్డి, గెలిచిన తర్వాత అధికార పార్టీకి ఎందుకు అమ్ముడుపోయాడో నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు. భూకబ్జాలు, అవినీతి అక్రమాలతో కూడబెట్టిన సొమ్ముతో మద్యం, డబ్బులు వెదజల్లి గెలవాలని సుధీర్రెడ్డి చూస్తున్నాడన్నారు. కానీ, విజ్ఞులైన ఎల్బీనగర్ ప్రజలు సుధీర్రెడ్డి ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకుని, ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, బీజేపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

### సుధీర్‌రెడ్డి కుటిల ఎత్తులు చిత్తవుతాయి : కొప్పుల నర్సింహ్మారెడ్డి

ప్రజలు తనను విశ్వసించడం లేదనే విషయం అర్థమైన ఎమ్మెల్యే సుధీర్రెడ్డి గెలుపు కోసం నక్క జిత్తులు పన్నుతున్నాడని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. కానీ, సుధీర్రెడ్డి కుటిల ఎత్తులను ఎల్బీనగర్ ప్రజలు చిత్తు చేస్తారన్నారు. కేవలం తన స్వార్థం కోసం సుధీర్రెడ్డి చేసిన మోసం ప్రతి ఒక్కరి గుండెలో ఉందని, ఆ బాధ నవంబర్ 30న ఓటు రూపంలో బయట పడుతుందన్నారు. గెలిచిన తర్వాత పదవుల కోసం అమ్ముడుపోయే వ్యక్తి సుధీర్రెడ్డి అని, కానీ సామ రంగారెడ్డి మాత్రం 16 సంవత్సరాలుగా ఎలాంటి పదవి లేకపోయినా ప్రజాసేవలో ఉంటున్నాడన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు ఎల్బీనగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్ళెం రవీందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు నాంపల్లి రామేశ్వర్, కొండల్ రెడ్డి, కోటయ్య, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు భారీ బైక్ ర్యాలీ

**మహేశ్వరం, నవంబర్ 18, (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపాలిటీలో మందమల్లమ్మ చౌరస్తా,కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ దగ్గర నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ రాఘవేంద్ర నగర్, పాత జిల్లెల్లగూడా విలేజ్, మీదుగా ఆర్‌సిఐ రోడ్ తిరుమల నగర్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మీర్పేట్ కార్పొరేటర్లు, ఇతర సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, కేఎల్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



